భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

10, ఫిబ్రవరి 2026, మంగళవారం | భారత్ సమాచార్

# మినీ హెల్త్ సెంటర్ సద్వినియోగం చేసుకోవాలి



భారత్ సమాచార్, మహబూబాబాద్ జిల్లా: మినీ హెల్త్ సెంటర్ ను సద్వినియోగం చేసుకోవాలని మెడికల్ ఆఫీసర్ డా.సురేష్ గ్రామస్తులకు సూచించారు. ఇనుగుర్తి మండలం కోమటిపల్లి గ్రామంలో మినీ హెల్త్ సెంటర్ కోసం ఆ గ్రామ సర్పంచి మద్దెల బిక్షపతి గౌడ్ ఏర్పాటు చేసిన గదిని సోమవారం వైద్యాధికారి పరిశీలించి సంబంధిత ఏఎన్ఎం కు,ఆశా వర్కర్లకు తగు సూచనలు ఇచ్చారు.ఉ.9 గం.ల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆరోగ్య సమస్యలు తీవ్రంగా ఉంటే వెంటనే ఇనుగుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రిఫర్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచి మద్దెల బిక్షపతి గౌడ్,పాతతండా సర్పంచి నరేష్ ,భధ్రు,ఎంఎల్ హెచ్ పి,ప్రవీణ్, సుదర్శన,ఎఎన్ఎమ్ మంజుల,అశాలు విజయ, మల్లిక, లలిత,బుజ్జి, సునిత తదితరులు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar